# అలగాజనం

-భాగవతుల రామారావు

**అ**న్నపూర్ణ విశ్వనాథంతో లేచిపోయింది!

తెల్లారే సరికి ఊరల్లా ఈ వార్తతో అట్టుడికిపోయింది. ఎవరి నోట విన్నా ఇదే మాట. గజపతినగరం పల్లెటూరికి పెద్ద, పట్టణానికి చిన్న అవడం చేత ఊళ్లో ఎక్కడ ఏం జరిగినా క్షణాల మీద వార్త ఊరంతా పాకిపోతుంది.

అగ్గిమీద గుగ్గిలం వేసినట్టు అన్నపూర్ణ అన్య కులస్తుడితో- ఆమె బ్రాహ్మల పిల్ల, విశ్వనాథం తెలగాలు- లేచిపోవడం మరీ సంచలనాత్మకం అయింది. ఈ అగ్గికి ఇంకా ఆజ్యం పోసింది- లేచిపోయిన అన్నపూర్ణ ఇటీవలే మొగుణ్ణి పోగొట్టుకున్న వితంతువు కావడం!

ఊళ్లో అందరూ మరో పని లేనట్టు అన్నపూర్ణ విశ్వనాథంలు లేచిపోవడాన్ని చిలవలూ పలవలూ అల్లి చర్చించుకుంటూ ఉంటే ఒక్క విశాలాక్షమ్మ గారిల్లే బిక్కచచ్చిపోయి ఉంది. విశాలాక్షమ్మ అన్నపూర్ణ అమ్మగారు. ఆవిడ పదేళ్ల కిందట భర్త చనిపోయినప్పుడు కూడ ఇంతలా కుంగిపోలేదు. కూతురు అన్నపూర్ణ ముండమోసినప్పుడు కూడ దుఃఖాన్ని దిగమించుకోగలిగింది. కాని ఇప్పుడు తలచెడ్డ కూతురు చిన్ననాటి సహాధ్యాయి విశ్వనాథంతో లేచిపోయిందంటే ఆమె దిగ్భ్రాంతి చెందింది. అందరూ ఆడిపోసుకుంటున్న సూటిపోటి మాటలకి అవమాన భారంతో కుమిలిపోసాగింది. అన్నిటికంటె సొంత కొడుకూ, కోడలే అన్నపూర్ణని అనరాని మాటలు అనడం ఆవిడ భరించలేకపోయింది.

అన్నపూర్ణ అన్నయ్యా, వదినా మిన్ను విరిగి మీద పడ్డట్టు అన్నపూర్ణ చేసిన 'వెధవ పనికి' కోపంతో చిందులు తొక్కుతున్నారు. ముఖలింగం- అదే, అన్నపూర్ణ అన్నయ్య- వంశ మర్యాదని మంటగలిపినందుకు అన్నపూర్ణ కనిపిస్తే నరికి పోగులు పెడతానని వీరావేశం ఎత్తిపోయి, చెల్లెలు మీద నిప్పులు కురిపిస్తున్నాడు.

అన్నపూర్ణ వదిన దుర్గ ఇన్నాళ్లకి, ఒక్క వేటుకి రెండు పిట్టలన్నట్టు, ఇటు ఆడపడుచునీ, అటు అత్తగార్నీ కలిపి దుయ్యబట్టడానికి దొరికిన ఈ సదవకాశాన్ని దొరకపుచ్చుకుని ఆడపడుచుని నానా శాపనార్థాలు పెట్టడమే కాకుండా, అలాంటి సిగ్గూ ఎగ్గూ లేని బరితెగించిన అప్రాచ్యురాల్ని కన్న అత్తగార్ని కూడా చెడామడా దులిపేసింది.

అసలే కూతురు లేచిపోయినందుకు సిగ్గుతో ఎవరికీ మొహం చూపించలేక లోలోన కుమిలిపోతున్న విశాలాక్షమ్మ కొడుకు ఆగ్రహావేశాలకీ, కోడలు నోటి దురుసుకీ తట్టుకోలేక తిండి తిప్పలు మానేసి, కొంగు నోట్లో కుక్కుకుని ఏడుస్తూ కూచుంది.

పెళ్లయి ఏడాది తిరక్కుండా అల్లుడు సాంబమూర్తి క్షయరోగంతో చనిపోవడంతో రెండు పదుల వయ

## కుండీలో పూలమొక్క

**ఆ** చిన్న మట్టి కుండీలో
లేత మొగ్గల పూలమొక్క తీవ కొసలు
పాతిక చేతులతో పరవశంతో విచ్చుకుంటాయ్.
సూర్యరాగం సోకగానే.
పూవూపూవూ ఒక అందాల బాలిక
ఆరు రేకుల కాలపత్ర కళావేదిక
గాలి గమకం వినీ వినగానే
పారవశ్యపు రస స్వప్నంలో తేలిపోతాయి
వేరు నించీ శిరసు వరకూ
ఒక ధ్యానంలో ఒక శిక్షణలో
పరిపూర్ణత పొందినట్లు-
సత్యాన్ని కనుగొన్నట్లు.
వేయి ఆలోచనలు విచ్చుకున్నట్లు
విందులు విందులుగా నవ్వులారబోస్తాయి
పూలు పూచే కాలమంతా
నాట్యాభినయం చేస్తూ
కళా సంరంభమౌతాయి
తర్వాత కాలమంతా
ఆకాశ కళాశాలనించి
దూర విద్య నేర్చుకుంటున్నట్లు
ఏకాగ్రతలో చిగురిస్తూ
గీతార్థమూ సంగీతానందమూ తెలిసిన
నాదబ్రహ్మల్ని గుర్తుచేస్తూ వుంటాయి.

-ఆదూరి సత్యవతీదేవి

సులో తలచెడ్డ అన్నపూర్ణ కట్టు బట్టల్తో పుట్టిల్లు చేరుకుంది. సాంబమూర్తికి పెళ్లికి ముందే క్షయ ఉంది. ఆ విషయం వాళ్లు కప్పిపెట్టి అన్నపూర్ణ గొంతు కోశారు. ఆమె నూరేళ్ల జీవితం బుగ్గిపాలయింది.

అత్తవారు ఆస్తిపాస్తులున్నవారు కారు. సీతానగరం సుగర్ ఫేక్టరీలో పనిచేస్తున్న కొడుకు ఉద్యోగమే వాళ్లకి జీవనాధారం. అంచేత కొడుకు చనిపోయేక తలచెడ్డ కోడల్ని తమతో ఉంచుకుందికి కూడా వాళ్లు అంగీకరించలేదు. సరికదా, ఆ ఇంటి కోడలుగా ఆమెకి పంచి ఇచ్చే స్థిరాస్తులు, చరాస్తులు ఏమీ లేకపోవడం చేత అన్నపూర్ణ కన్నవారింటికి కట్టు బట్టల్తో తిరిగి వచ్చేసింది.

అన్నపూర్ణ పరిస్థితి పుట్టింట్లో మరీ దారుణంగా ఉంది. తలచెట్ట అన్నపూర్ణని జీవితాంతం భరించవలసి రావడం అన్నయ్య ముఖలింగానికి, ముఖ్యంగా వదిన దుర్గకి కంటకంగా ఉంది.

చీటికి మాటికి దుర్గ అన్నపూర్ణను ఏదో నెపంమీద నానా మాటలనేది. పెళ్లాం చెప్పే చాడీలకు తాళం వేసేవాడు పెట్టమారి మొగుడు ముఖలింగం. అన్నపూర్ణకి ఇంట్లో జీవితం నరకం అయిపోయింది.

ముఖలింగం పెళ్లాం మాటకి ఎదురు చెప్పలేని భార్యా విధేయుడు అవడానికి కారణం అతగాడి మొదటి పెళ్లాం పురిట్లో సన్నిపాత రోగం వచ్చి చనిపోతే వయసులో తనకంటె చాలా చిన్నదయిన దుర్గని రెండో పెళ్లి చేసుకున్నాడు. రెండో పెళ్లి చేసుకున్న అధికాంశం మొగాళ్లలాగే ముఖలింగం కూడా పెళ్లాంకి గులాం అవక తప్పలేదు. అందులో ముఖలింగం పెళ్లాం పేరులోనే కాదు ఆగడంలో కూడ అపర దుర్గావతారమే!

అలాంటి చిత్రహింసలు అనుభవిస్తున్న ఏ ఆడదయినా ఆ నరకం నుంచి విముక్తి పొందాలంటే ఆమెకు రెండే రెండు మార్గాంతరాలున్నాయి. ఆత్మహత్య చేసుకుని చావడం, లేదా చేయూత ఇచ్చిన చెయ్యిని అందుకుని ఎవరితోనేనా లేచిపోవడం. రెండో అవకాశం సకాలంలో అందిరాకపోతే అన్నపూర్ణ ఆత్మహత్యే చేసుకునేది. కాని ఆ రెండో మార్గాంతరం- చిన్ననాటి చెలికాడు. తన గుండెల లోతుల్లో అణిగి మణిగి వున్న ప్రేమికుడు- విశ్వనాథం రూపంలో అందిరావడంతో అన్నపూర్ణ సహజంగా అటే మొగ్గింది. విశ్వనాథంతో లేచిపోయింది.

స్వతహాగా మితభాషి, సాత్విక స్వభావి, అన్నెం పున్నెం ఎరగని అమాయకురాలు- అలాంటి అన్నపూర్ణ ఉన్నట్టుండి, రెండో కంటికి తెలియకుండా, గుట్టు చప్పుడు కాకుండా హఠాత్తుగా విశ్వనాథంతో లేచిపోవడం అందర్నీ ఆశ్చర్యచకితుల్ని చేసింది.

అన్నపూర్ణ విశ్వనాథంతో లేచిపోవడం వెనక నేపథ్యం ఏమిటంటే...

ఒకే ఊర్లో పుట్టి పెరిగినవాళ్లూ, ఒకే హైస్కూల్లో చదువుకున్నవాళ్లూ గనక చిన్నప్పట్నుంచీ అన్నపూర్ణ విశ్వనాథంలు ఒకరికొకరు తెలుసు. మంచి స్నేహితులు కూడ. విశ్వనాథం అభిరుచులూ, అతడి కలుపుగోలుతనం, స్నేహశీలత అన్నపూర్ణకి ఎంతో నచ్చాయి. అందుకే అతనంటే ఆమెకు ఎంతో ఇష్టం. అన్నపూర్ణ అణకువ, అమాయకత్వం, సాధు స్వభావం, నయగారితనం విశ్వనాథాన్ని ఎంతగానో ఆకర్షించాయి. అందుకే అన్నపూర్ణంటే అతనికి ఇష్టం.

అయితే అప్పట్లో వాళ్ల స్నేహబంధం ఎలాంటి ప్రేమాయణానికీ దారితియ్యలేదు. కారణం- ఒకరి మీద ఒకరికి ఉన్న ఇష్టం, ఆకర్షణ, అభిమానం మొగ్గ తొడుగుతున్న ప్రేమ అని అప్పట్లో వాళ్లకి తెలియదు.

అన్నపూర్ణ పెళ్లయి అత్తవారింటికి వెళ్లిపోయాకే విశ్వనాథంకి ఆకళింపుకు వచ్చింది. తను అన్నపూర్ణను ప్రేమిస్తున్నానని. అన్నపూర్ణకి కూడా అత్తారింటికి వెళ్లాకే తన ఊహలకి ఆలంబన అయిన విశ్వనాథంని పోగొట్టుకున్నానన్న చేదు నిజం ఆమెకూ తెలిసొచ్చింది.

విధివిలాసం చాలా విచిత్రం.

పశుపు బట్టల్తో అత్తారింటికి వెళ్లిన అన్నపూర్ణ ఏడాది తిరక్కుండా పుట్టెడు దుఃఖం, నెత్తిన వైధవ్యం పెట్టుకుని తిరిగి పుట్టింటికి వచ్చింది.

తలచెడి వచ్చిన అన్నపూర్ణని చూడగానే విశ్వనాథం

## సన్నిధి

పొదగరిని కాను
స్ఫురద్రూపినీ కాను
మరి నీ సన్నిధి చేరినప్పుడు
ఎలా పోల్చుకుంటావు నన్ను?

భక్తజన సందోహంపై ప్రసరించే
నీ దయామృత వీక్షణాలు సోకి
రేణువునై నీ పాద పద్మాలపై వాలిపోతాను
అప్పుడు నన్ను గుర్తించు ప్రభూ!

-గోవిందరాజు రామకృష్ణారావు

## చంద్రి

సీతాకోకల రెక్కలు / కత్తిరించడం / ఇక్కడి డిజైను!
......... / ఇన్నాళ్లూ మనం అంధులమే!
నిజంగా గుడ్డివాళ్లమే! / గుడ్డివాళ్లం కానట్లయితే
ఈ వేళ / ఆ గగనాన ఆ చంద్రి
అలా ఎలా పరుగులు తీస్తుందో
మనకు కనబడే ఉండేది కదా!
పట్టు పావడాల్లాంటి, సిల్కు పైటల్లాంటి
మబ్బుల్ని / తన గుండెల మీద నుంచి, కత్తిరించి
లాగి పారేస్తుంటే
రొప్పుకుంటూ, గుండెలదుముకుంటూ,
పరుగులకించుకున్న ఆ చంద్రిని
ఎప్పటికప్పుడు చూస్తుండే వాళ్లమే కదా!

మనకు అభిముఖంగా-
అక్కా చెల్లెళ్లు, అమ్మా నాన్నలూ,
తల్లీ కూతుళ్లూ, అన్నదమ్ములూ-
అందరమూ వెన్నెల బయల్లో పడుకునే వేళ,
ఆ చంద్రి, ఆ అర్ధ చంద్రి, / ఉరుకులు, పరుగులు!
వేటగాడ్ని తప్పించుకునే పరుగులు!
మనందరి అభిముఖంగానీ!
చేతిలో మిగిలిన పావడా ముక్కలతో
పరుగు, పరుగు, పరుగు ఒకటే పరుగు!
ఇంకా భాష మిగిలే ఉందని చెప్పే ఆనవాళ్లతో!
ఆ చంద్రి, ఈ పూట, ఆ అర్ధ చంద్రి!

నిజంగా గుడ్డివాళ్లం కాబట్టే / ఇన్నాళ్లూ
ఆ చంద్రిలో చలనాన్ని, సిగ్గునీ చూడలేకపోయాం!
ఈ వేళ చూస్తున్నాం!
నిశ్చల నీలాకాశపు టీవీ తెరపై
ఒంటరిగా దిక్కుతోచక విలవిల్లాడే చంద్రిని
నిజంగానే, మనం చూడలేదనే అనుకోవాలి!
మనకు కనబడలేదనే అనుకోవాలి!
ఇప్పుడు, ఇప్పుడు / ఆ చంద్రి, మనమీద
వెన్నెలని కాదు, కన్నీళ్లని కురుస్తుంది!
గుండెలని రెండు చేతులతో కప్పుకొని,
చూసేవాళ్లకు తప్పెట గుళ్లాటాడే సుందరిగా,
ఒకటే పరుగుతో పరుగెత్తీ, పరుగెత్తీ,
ఏడ్చీ, ఏడ్చీ, ఏడ్చీ, / కన్నీళ్లని కురుస్తుంది!
వెన్నెలని కాదు! / .........
ఓ చోట / స్త్రీని సైన్యంతో పోల్చుతూ రాసిన వ్యాసం
చదివాను! / కానీ, / ఇప్పుడు ఈ చంద్రి
రెండు గుండెలూ కత్తిరించబడుతున్నాయి
ఫ్యాషన్ ప్యారేడ్‌లో, సౌందర్యపు కవాతులో!
సీతాకోకల రెక్కలు / కత్తిరించడం
ఇక్కడి డిజైను! / ఇక్కడి పరికల్పన! -ఒబ్బిని

గుండెలు తరుక్కుపోయాయి. విధవ రూపంలో ఆమెను చూడలేక, పొర్లి వస్తున్న దుఃఖాన్ని ఆపుకోలేక కళ్లు మూసుకున్నాడు. గుండెల్లోనే గుప్తంగా దాచి వుంచుకున్న అన్నపూర్ణ మీద ప్రేమ ఒక్కమారు కట్టలు తెంచుకుంది.

చూస్తూ ఊరుకోవడమేనా? తన కర్తవ్యం ఏమిటి?

అన్నపూర్ణ పెళ్లయి అత్తారింటికి వెళ్లిపోయాక భగ్న హృదయుడు విశ్వనాథం ఉద్యోగాల వేటలో పడ్డాడు. ఉరుమూ ఉరిమింది, పండూ పండింది అన్నట్టు విధవగా అన్నపూర్ణ ఇంటికి తిరిగి రావడం, అదే సమయానికి పక్కనే ఉన్న విజయనగరంలో విశ్వనాథంకి ఉద్యోగం దొరకడం కాకతాళీయం.

విశ్వనాథం ఇప్పుడు సర్వ స్వతంత్రుడు. తన కాళ్ల మీద తను నిలబడగలిగే ఉపాధి దొరికింది. పైగా తన వాళ్లు తన మీదే ఆధారపడి లేరు. వాళ్లు ఊళ్లో కొద్దో గొప్పో మోతుబర్లే. పదెకరాల పంట పొలాలున్నాయి. కాక, అన్నగారు ఊర్లోనే రైసుమిల్లు నడుపుతూ ఆస్తిని పెంచుతూ వచ్చాడు. విశ్వనాథంకి నిజానికి ఉద్యోగం చెయ్యవలసిన అగత్యం లేదు.

అయితే ఉద్యోగం దొరికింతర్వాతే విశ్వనాథం అన్నపూర్ణలు ఊర్లోంచి ఉడాయించడం జరిగింది. వాళ్లు 'లేచిపోయారు' అనడం నిజానికి సరికాదు. విశ్వనాథం తను అన్నపూర్ణను పెళ్లిచేసుకోదలుచుకున్నానని తన వాళ్లకి ముందుగానే తెలియజేసి, అన్నపూర్ణను అరసవిల్లి తీసుకెళ్లి సూర్యభగవానుని సన్నిధిలో పెళ్లి చేసుకుని, విజయనగరంలో కాపురం పెట్టేడు.

వాళ్ల సొంత ఊరు గజపతినగరంలో మాత్రం అందరూ వాళ్లు లేచిపోయారనే ఆడిపోసుకుంటున్నారు.

అసలు చిదంబర రహస్యం- ఇంటి నాలుగ్గోడల మధ్య పడి ఉండి వీధి మొహం చూడని విధవరాలు అన్నపూర్ణ ఇంత గుట్టుచప్పుడు కాకుండా అందరి కళ్లూ కప్పి, నాలుగు వీధుల అవతల ఉన్న విశ్వనాథాన్ని ఎప్పుడు, ఎలా కలిసిందీ, అతడితో లేచిపోవడానికి మంతనాలు ఎప్పుడు, ఎలా జరిపిందీ- ఎవరికీ తెలియక ఊళ్లో అందరూ ఆశ్చర్యంతో నోళ్లు వెళ్లబెట్టేరు.

'లేచిపోయింది' అని ఒక్క ముక్కలో ఆడిపోసుకోవడం సులభం కాని ఆడపిల్ల, అదీ నవ వితంతువు, మరొకడితో లేచిపోవడం ఆచరణలో అంత సులభంగా సానుకూలం అయ్యే విషయం కాదు. అన్నపూర్ణ, విశ్వనాథంలు లేచిపోవడానికి అనువుగా వాళ్లిద్దర్నీ అనుసంధానపరిచే అదృశ్య హస్తం వెనక ఉండకపోతే

ఇది సాధ్యపడే విషయం కాదు. ఎవరిదా అదృశ్య హస్తం? ఎవరా సూత్రధారి?...

విశాలాక్షమ్మ గారింట్లో పనిమనిషిగా పనిచేస్తున్న గవరమ్మ (గౌరమ్మ)కి చదువు సంధ్యలు లేకపోయినా ఇంగిత జ్ఞానమున్న నికార్సయిన మనిషి. మాట నిక్కచ్చి, మనసు వెన్న. ధర్మశాస్త్రాలు ఆమె చదువుకో లేదు. కాని ఏది అధర్మమో, ఏది అన్యాయమో ఆమెకు తెలుసు.

గవరమ్మ మొగుడు కోటిలింగం- అందరూ వాణ్ణి 'కోటి' అంటారు- రిక్షా తొక్కుతాడు. తోటి రిక్షావాళ్లలా వాడికి తాగుడు, జూదం లాంటి వ్యసనాలు లేవు. రోజల్లా కష్టపడి సంపాదించిన డబ్బు రాత్రి ఇంటి కొచ్చాక గవరమ్మ చేతిలో పోస్తాడు. వేడినీళ్లకి చన్నీళ్లలా గవరమ్మ విశాలక్షమ్మ గారింట్లోనూ, విశ్వనాథం వాళ్ల లోగిల్లోను పాచిపనులు చేస్తోంది. రోజంతా ఆలూ మగలు ఇద్దరూ రెక్కలు ముక్కలు చేసుకుని ఒళ్లొంచి పనిచేస్తారు. రాత్రులు ఒకరి పొందులో ఒకరు సేద తీరుతారు.

గవరమ్మకి కోటితో ఇది రెండవ మనువు. మొదట తాపీ మేస్త్రీ సాంబయ్యతో పెళ్లయింది. వాడు ఉట్టి తాగుబోతు. సంపాదించినదంతా తాగుడుకే తగలేసి, తాగుడు మైకంతో రాత్రి ఇంటికొచ్చి, ఉట్టి పుణ్యానికి గవరమ్మ మీద చెయ్యి చేసుకునేవాడు. గవరమ్మ వాడితో నరకమే అనుభవించింది. చూసి, చూసి మరి భరించ లేక వాణ్ణి వదిలేసి, కోటిని మనువాడింది.

ఈ సంగతి గవరమ్మే విశాలక్షమ్మకి చెప్పింది. ఆవిడ ముక్కుమీద వేలేసుకుంది. "అదేంటి గవరమ్మా! కట్టుకున్న మొగుడు దుర్మార్గుడని ఒదిలేసి మరొకణ్ణి కట్టుకున్నావా? ఇదేం విడ్డూరమే" అంది ఆశ్చర్యపోతూ.

"ఏటి సెయ్యమంటారమ్మగోరూ? తాగుముచ్చు, ముండల ముఠాకోరుతో కలిసి బతకడం నా వల్ల కాలేదు. ఆడికి రాత్తుర్లు పక్కలోకి ఆడది కావాలి కాని కాపరానికి పెళ్లాం అక్కర్లేదండి. పెనిమిటీ పెళ్లాం అంటే బురదలో పొర్లే పందులు కాదు కదండీ? అందుకే ఆణ్ణి ఒదిలేసి, కోటిని మనువాడేనండి. మాలో మారు మనువులున్నాయి కదండి?"

కట్టుకున్న మొగుడు కసాయివాడని విడిచిపెట్టి, నచ్చిన మరో మగాణ్ణి మనువాడడం ఎంత మామూలు విషయంలా చెప్పింది గవరమ్మ? 'అలగాజనం' అను కునే వీళ్లు సామాజిక న్యాయం విషయంలో సభ్య సమాజం కంటె ఎంత ఎదిగిపోయారు!- ఆశ్చర్య పోయింది విశాలాక్షమ్మ.

ఇంతకీ అన్నపూర్ణ కథలో గవరమ్మ ఉపకథ ఎందుకొచ్చిందంటే ఈ కథకి గవరమ్మే సూత్రధారి!

విశాలాక్షమ్మ గారింట్లోనూ, విశ్వనాథం వాళ్లిం ట్లోనూ పనిమనిషి కదా గవరమ్మ? ఈ రెండిళ్ల గుట్టు మట్టులు గవరమ్మకి తెలుసు. ఇరవై ఏళ్ల వయసుకే ముండమోసి పుట్టింటికి చేరుకున్న అన్నపూర్ణని చూస్తే గవరమ్మ మనసు కరిగిపోయింది.

"ఏటో ఈ బాపనోళ్లు! పేరుకి పెద్ద కులమోళ్లు, అన్ని శాత్రాలు, దరమాలు తెలిసినోరని బడాయే తప్ప యీళ్లంత కసాయోళ్లు మరో కులంలో లేరు. ఈళ్లలో మొగుడు సస్తే పెళ్లాం యెదవముండ అయిపోతాది. పెళ్లాం సస్తే మొగుడు యెదవెందుక్కాడు? మొగోడికో నాయం, ఆడదాని నాయం సెప్పేవి దరమ శాత్రాలా? వాటిల్ని సింపి, పోగొట్టి పొయ్యిలో పెట్టాల" అని ఆక్రోశించింది.

గవరమ్మకి అన్నపూర్ణ మీదున్న సానుభూతే అన్నపూర్ణకీ విశ్వనాథంకీ మధ్య ఎవరికీ తెలియకుండా, ఎవరి కళ్లా పడకుండా రాయబారాలు జరిపి, ప్రేమ పక్షులు గప్‌చుప్‌గా ఎగిరిపోవడానికి సంయోజకురా లయింది..

విశ్వనాథంతో లేచిపోయినందుకు అన్నా వదినలు అన్నపూర్ణ మీద కారాలూ మిరియాలూ నూరుతుంటే, ఏడుస్తున్న విశాలాక్షమ్మని చూసి, గవరమ్మ బుసకొట్టిన పాములా వాళ్ల మీద విరుచుకుపడింది.

"ఏటండబ్బాయిగోరూ? ఏదో కొంపలంటుకు న్నట్టు అమ్మాయి గోర్ని దుమ్మెత్తి పోస్తున్నారు? ఏం కానిపని సేసింది అమ్మాయిగోరు? తన బతుకు తను సూసుకుంది. తప్పా? తమరు రెండో పెళ్లి సేసుకుంటే అది తప్పు కానప్పుడు అమ్మాయిగోరు రెండో పెళ్లిసేసు కుంటే అది, ఓలమ్మో! అదరమం, గోరాతి గోరం అయి పోయిందా? సదువుకున్నోళ్లు, మీరే సెప్పండి! మీకో నాయం, సెల్లెమ్మ గారికో నాయమూనా? ఇదా దరమం?"

దుర్గా గవరమ్మ అలా దులిపేస్తుంటే నోరు మెదప డానికి సాహసించలేకపోయారు.

విశాలాక్షమ్మ మనసులో గవరమ్మను అభినందించ కుండా ఉండలేకపోయింది. "మనిషికి సంస్కారం కులం వల్ల, శాస్త్రాలు చదివినంత మాత్రాన అబ్బదు- మనిషిలో మానవత్వం, సమతా భావం లోపించి నప్పుడు" అనుకుంది. ■